క్లుప్తంగా

తాగునీటి కోసం ఆందోళన



పిట్లం: మండలంలోని బండపల్లిలో తాగునీటి కోసం గురువారం గ్రామస్తులు ఆందోళన చేశారు. వారం రోజుల నుంచి తాగునీరు రావడం లేదని ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. తాగునీటి సమస్య ఉందని అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : ముదిరాజ్ కులస్తులు రాజకీయంగా రాణించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పున్న రాజేశ్వర్ అన్నారు. గురువారం మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలో పెద్దమ్మతల్లి ఉత్సవాలకు హాజరై మాట్లాడారు. గ్రామ అధ్యక్షుడు మామిండ్ల పెద్ద నర్సయ్య, దాసరి రాజయ్య, దాసరి రాజేందర్, నర్సింలు, స్వామి, పెద్ద రాజయ్య, నర్సింలు, రాజేందర్, ఆలయ పూజారి జంగం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులతో పనిచేయిస్తే చర్యలు



రామారెడ్డి : ఇటుక బట్టీలో చిన్నారులతో కూలీ పనులు చేయిస్తే కఠిన చర్యలు తప్పవని డీసీపీవో స్రవంతి హెచ్చరించారు. రామారెడ్డి మండలంలోని ఉప్పల్‌వాయి ఇటుక బట్టీలో ఏర్పాటు చేసిన ఆవాస ప్రాంత పాఠశాలను గురువారం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశానుసారం డీసీపీవో స్రవంతి పరిశీలించారు. ప్రతిరోజు పాఠశాలకు రావాలని పిల్లలకు సూచించారు. పిల్లలతో పని చేయిస్తే కఠిన చర్యలు ఉంటాయని బట్టీ యజమాని హెచ్చరించారు. పాఠశాల పనితీరు బాగుందన్నారు, పిల్లలకు పాఠ్యపుస్తకాలు అందించాలని, ఐదేళ్లలోపు పిల్లల వివరాలు తెలుసుకున్నారు. వారికి అంగన్వాడీ ద్వారా అన్ని ప్రయోజనాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్, సీఆర్‌పీ మహమూద్, వీవీ వెంకటేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత మిత్రుడికి ఆర్థికసాయం



తాడ్వాయి : తాడ్వాయి మండలం కృష్ణాజీవాడి గ్రామానికి చెందిన జంగం శివకృష్ణ ప్రమాదవశాత్తు తన ఇల్లు కాలిపోయి కట్టుబట్టలతో మిగలడంతో ఇంటర్ స్నేహితులు గురువారం రూ. 25వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ బాలు, మున్నూరుకాపు యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పులి సుధాకర్, జానకీరాము తదితరులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మండలంలో నిర్వహించే పల్స్ పోలియోను విజయవంతం చేయాలని మత్తమాల పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శరత్ అన్నారు. గురువారం పీహెచ్‌సీలో నిర్వహించిన ఏఎన్‌ఎంల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 3వ తేదీన మండలంలో పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కల కార్యక్రమం జరుగుతుందన్నారు.

విద్యార్థులు పరీక్ష భయం వీడాలి



కామారెడ్డి అర్బన్ : విద్యార్థులు పరీక్షల భయం నుంచి బయటపడాలని కామారెడ్డి రోటరీ క్లబ్ అధ్యక్షుడు పోలబోయిన సత్యం అన్నారు. గురువారం కామారెడ్డి బాలికల సమీకృత వసతి గృహంలో 9,10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు తాము ఏమైన చేయగలమనే ధృడసంకల్పం, స్ఫూర్తితో ఉండాలని మోటివేటర్ కే సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి పి రాజ నర్సింహారెడ్డి, ప్రతినిధులు గద్దం గంగారెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ అధికారి సరిత తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ఏవైనా హస్తానిదే విజయం

- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు



జక్కాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

నిజాంసాగర్(జుక్కల్): పార్లమెంట్, స్థానిక ఎన్నికలేవైనా కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. దశాబ్ద కాలంగా జుక్కల్ నియోజక వర్గానికి, జహీరాబాద్ పార్లమెంట్‌కు పట్టుకున్న పెత్తందార్లు, చీడపురుగుల పీడ అసెంబ్లీ ఎన్నికల్లో పోయిందన్నారు. గురువారం మండలంలోని జక్కాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా అవిష్కరణ, విజయోత్సవ సభ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను, సీఎం రేవంత్‌రెడ్డి ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్, రూ. 500 గ్యాస్ సిలిండర్ల పథకాన్ని సీఎం, మంత్రులు లాంఛనంగా ప్రారంభించారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళ ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకం కింద రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం వంటి పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. ఇటీవల డీఎస్సీ ప్రకటించారని, అర్హత ఉన్న నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓట్ల కోసం గ్రామాల్లోకి వచ్చే బీఆర్ఎస్, బీజేపీ నేతలను నిలదీయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు జయప్రదీప్, మల్లికార్జున్, రవీందర్‌రెడ్డి, ఆకాష్, రమేష్‌యాదవ్, మారెడ్డి.వెంకట్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, బంజ కంశవ్వ, బసప్ప తదితరులున్నారు.

దళితుల అభివృద్ధికి కృషి చేస్తా..

మద్నూర్(జుక్కల్) : దళితుల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారిస్తానని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పేర్కొన్నారు. మండలంలోని శేఖాపూర్‌లో గురువారం నిర్వహించిన దళిత దండోర కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జుక్కల్ నియోజికవర్గంలోని దళితులందరికి సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామన్నారు. 15 ఏళ్లుగా దళితులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌సింధే తనపై చేసిన ఆరోపణలపై తోట లక్ష్మీకాంతరావు ఖండించారు. అనంతరం ఎమ్మెల్యేను దళిత సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖండేరాయుడి కల్యాణ మహోత్సవం

- భారీఎత్తున తరలివచ్చిన భక్తులు
- పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



ఖండేరాయ ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని ఉత్తునూర్ గ్రామంలో ఖండేరాయ ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ఖండేరాయ మహాదేవుని మాండళమ్మ కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణ వేడుకలకు వివిధ గ్రామాల నుంచి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. వేడుకలకు ముందు పట్టువస్త్రాలను శ్రీ హనుమాన్ మందిరం నుంచి భాజాభజంత్రీల మధ్య ఊరేగింపుగా భక్తి శ్రద్ధలతో ఆలయం వద్దకు తీసుకువచ్చి వేడుకలు జరిపారు. భక్తులకు భారీ ఎత్తున అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ దొడ్లె రవి, మాజీ సర్పంచ్ మోతె సాయవ్వ రాములు, ఎంపీటీసీ రాంచందర్ రావు, విండో చైర్మన్ ప్రభాకర్ రావు, ఉప సర్పంచ్ శివపాటిల్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గుడ్ల శ్రీకాంత్ రావు, కాంగ్రెస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. శ్రీ ఖండేరాయుని కల్యాణ వేడుకల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సదాశివనగర్ మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్‌లు శివపాటిల్, వంకాయల రవి, బీఆర్ఎస్ రవి, పబ్బ సంజీవులు, శ్రీకాంత్‌రావు, రాజు, వినోద్, శ్రీనివాస్ నాయక్, పరమేశ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

విజయ సంకల్ప యాత్రను సక్సెస్ చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

కామారెడ్డి టౌన్ : కామారెడ్డిలో జరగబోయే బీజేపీ విజయ సంకల్పయాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నాల వెంకట్‌రెడ్డి కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మార్చి 1న గర్గుల్‌లో యాత్ర ప్రవేశిస్తుందని అక్కడి నుంచి రామారెడ్డి రోడ్ గుండా జేపీఎన్ రోడ్డులో పబ్లిక్ మీటింగ్ ఉంటుందన్నారు. 2వ తేదీన పట్టణంలో యాత్ర కొనసాగి సిరిసిల్లా రోడ్ నుంచి మాచారెడ్డి మండలానికి చేరుకుంటుందన్నారు. బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీకాంత్, శ్రీనివాస్, నరేందర్ తదితరులున్నారు.

బీబీపేట : కామారెడ్డిలో నేడు జరిగే బీజేపీ పార్టీ చేపట్టిన విజయసంకల్ప యాత్రను సక్సెస్ చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు రవీందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడారు. సమావేశంలో అల్లం ప్రవీన్, శ్రీనివాస్, రంజిత్‌గౌడ్, దేవారాజ్‌గౌడ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట : కామారెడ్డి నియోజకవర్గంలోకి విజయ సంకల్ప యాత్రను సక్సెస్ చేయాలని బీజేపీ నాయకులు గంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో కార్యకర్తలతో సమావేశంలో మాట్లాడారు. మండల జనరల్ సెక్రెటరీ పీట్ల శ్రీనివాస్, బీజేవైఎం అధ్యక్షులు సంపత్ రెడ్డి, మండల ఓబీసీ అధ్యక్షులు పందుల చిన్నస్వామి తదితరులున్నారు.

భిక్కనూరు : కామారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న బీజేపీ విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గోల్కొండ శ్రీనివాస్‌రెడ్డి, భిక్కనూరు మండల ప్రధాన కార్యదర్శి వల్లకొండ రవీందర్‌రెడ్డి, భిక్కనూరు మండల ఉపాధ్యక్షులు అరిగె నర్సింలు, కార్యవర్గ సభ్యులు నాగర్తి నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గందం రాజు, ఓబీసీ మండల అధ్యక్షులు ఉప్పరి రమేశ్‌లు కోరారు. బైక్ ర్యాలీ, సభల్లో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి పాల్గొని ప్రసంగిస్తారన్నారు.

ఎల్లారెడ్డి : నియోజకవర్గంలో శుక్రవారం నిర్వహించే బీజేపీ విజయ సంకల్పయాత్రను సక్సెస్ చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి అన్నారు. గురువారం పార్టీ ఆఫీస్‌లో మాట్లాడారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని రామాలయానికి యాత్ర చేరుకుంటుందన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



భిక్కనూరు : మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మినరల్ వాటర్ ప్లాంట్‌ను హైకోర్టు న్యాయవాది బండి సురేష్‌గౌడ్ ప్రారంభించి మాట్లాడారు. గత నెల 22వ తేదీన అయోధ్యలో శ్రీరామ తీర్థక్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో ప్రాణప్రతిష్ఠ సందర్భంగా గ్రామంలోని రామాలయంలో అన్నదానం చేశామన్నారు. కార్యక్రమంలో బ్రహ్మచారి, గణేష్, వీరస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



దోమకొండ : సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై సుబ్రమణ్యాచారి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శివ రాంమందిర్ ప్రాంతంలో మహిళలు, గ్రామస్తులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు ఉన్నారు.

88వ త్రిమూర్తి శివ జయంతి ఉత్సవాలు



భిక్కనూరు : బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో 88వ త్రిమూర్తి శివ జయంతి ఉత్సవాలు గురువారం భిక్కనూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా శివ పరమాత్ముని పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారి జయ, గంగా, లత, పబ్బ నాగరాజు, శెనిశెట్టి రాజలింగం, పురం రాజమౌళి, అందె దయాకర్‌రెడ్డి, కొడిప్యాక ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సెకండియర్ పరీక్షలు ప్రారంభం



గోపాల్‌పేట పరీక్షాకేంద్రంలో హాల్‌టికెట్ నంబర్లను చూసుకుంటున్న విద్యార్థులు, మద్నూర్‌లో..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలకేంద్రం గోపాల్‌పేట ఆదర్శ కళాశాలలో గురువారం ఇంటర్ సెకండియర్ ప్రారంభమయ్యాయి. ఆదర్శ కళాశాల పరీక్షాకేంద్రంలో 195మంది విద్యార్థులు మొదటిరోజు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా వారిలో నలుగురు గైర్హాజరయ్యారు. 191 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. వారిలో 185 మంది తెలుగు, ఆరుగురు హిందీ పరీక్ష రాసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ నర్సింహాచారి తెలిపారు.

గాంధారి(ఎల్లారెడ్డి) : స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్షా కేంద్రంలో పరీక్షలు ప్రశాంతగా సాగుతున్నాయి. గురువారం ఇంటర్ రెండో సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 204 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 200 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ గంగారాం తెలిపారు.

మద్నూర్(జుక్కల్) : మండలంలోని మేనూర్ మోడల్ కళాశాలలో, మద్నూర్ సేట్ రాంసుఖ్ బాల్ ముకుంద్ ఇనాని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మద్నూర్‌లోని కళాశాలలో మొత్తం 162 మంది విద్యార్థులకు గాను 157 మంది హాజరయ్యారని సీఎస్ గంగాధర్ తెలిపారు.

బాన్సువాడ రూరల్ : మండలంలోని కొయ్యగుట్టలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్షలకు గురువారం ఇద్దరు విద్యార్థినులు 9గంటల తర్వాత రావడంతో వారిని వెనక్కి పంపారు. మండలంలో మొత్తం 7 సెంటర్లు ఏర్పాటు చేయగా రెండోరోజు పరీక్షకు 37మంది గైర్హాజరయ్యారు.

విశ్రాంత ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు



కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు, తదితరులు

కామారెడ్డి అర్బన్: రాష్ట్రప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ మెడివిజన్ కంటి ఆసుపత్రి వైద్యులు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 50 మంది కి పరీక్షలు నిర్వహించగా 11 మందికి మోతిబిందు చికిత్సలు అవసరంగా గుర్తించారు. విశ్రాంత ఉద్యోగుల ఆరోగ్య బీమా కింద అందరికి ఉచితంగా కంటి అపరేషన్లు నిర్వహించనున్నట్టు విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నిట్టు విఠల్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నాగాగౌడ్, మోహన్‌రావు, మల్లేషం, మనోహర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ



విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం టెన్త్ విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లను పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు గాదారి రాజిరెడ్డి తండ్రి పెద్ద రాజిరెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్యాడ్‌లను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దామోదర్‌రెడ్డి, టీచర్లు బసంత్ రాజ్ తదితరులున్నారు.

రాజంపేట : విద్యార్థులు స్ఫూర్తితో చదవాలని ఎంఈవో రామస్వామి అన్నారు. గరువారం మండల బాలికల ఉన్నత పాఠశాలలో హెల్పింగ్ బ్రిడ్జి ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో ప్యాడ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందించిన గుండారం ఎంపీటీసీ హాజీనాయక్‌ను అభినందించారు. హెల్పింగ్ బ్రిడ్జి ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధులు కృష్ణారావు, వంశి, అన్వేష్ రావు, హెచ్‌ఎం విజయలక్ష్మి బృందం పాల్గొన్నారు.

మాచారెడ్డి : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బీజేపీ మండల నాయకుడు రాగుల రాజు గురువారం 75మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పుట్ట కొక్కుల నర్సింలు టీచర్లు ఉన్నారు.

ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి



అభ్యర్థులతో కళాశాల అధ్యాపక బృందం

బాన్సువాడ రూరల్ : యువత కేవలం ఉద్యోగ సాధనకే పరిమితం కాకుండా తమ తెలివి తేటలతో ఉద్యోగాలు ఇచ్చేస్థాయికి ఎదగాలని శ్రీరాం నారాయణ ఖేడియా ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గంగాధర్ సూచించారు. గురువారం కళాశాలలో ప్రోమైండ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాకు హాజరైన అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడారు. జాబ్‌మేళాకు 220 మంది అభ్యర్థులు వివిధ ప్రాంతాల నుంచి హాజరు కాగా వారిలో 60మంది తదుపరి స్థాయికి అర్హత పొందారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ సమన్వయకర్త వినయ్ కుమార్, ప్రో మైండ్స్ సంస్థ డైరెక్టర్ నాగ మోహన్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెరిగేలా చూడాలి



రాజంపేట : ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెరిగేలా చూడాలని మండల ఎంపీడీవో కె రాజేశం అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జేపీఎస్, ఫీల్డ్ అసిస్టెంట్, టీఏలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా చూడాలని జేపీఎస్‌లను ఆదేశించారు. 3వ తేదీన పల్స్‌పోలియోను సక్సెస్ చేయాలన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



బహుమతులను అందజేస్తున్న బ్యాంక్ ప్రతినిధులు

కామారెడ్డి టౌన్ : ఆర్థిక అక్షరాస్యత వార్షికోత్సవాల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు శివకుమార్, చరణ్, ఆలియా సిద్దిఖాకు కామారెడ్డి బ్రాంచ్ మేనేజర్ రాకేష్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కే. కరుణ శ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి



బాన్సువాడ రూరల్ : ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని బాన్సువాడ ఎన్‌డీసీసీ బ్యాంకు మేనేజర్ సంజీవ్ అన్నారు. గురువారం మండలంలోని దేశాయిపేట్ జెడ్పీహైస్కూల్‌లో ఆర్‌బీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులిచ్చారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

బాన్సువాడ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం మరో రెండు గ్యారంటీలను అమలు చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బోర్లం క్యాంపులో గురువారం ఆపార్టీ అధ్యక్ష కార్యదర్శులు బింగి శ్రీనివాస్, మహ్మద్ షబ్బీర్ కార్యకర్తలతో కలిసి సంబురాలు చేసుకున్నారు. సంగోజీపేట్‌లో ఈడ్గి శంకర్‌గౌడ్, సంగమేశ్వర్, బాలరాజ్ సంబురాలు నిర్వహించారు.



సాయి ఆలయంలో సందడి

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని నెమ్లి గ్రామంలో గల శ్రీ షిర్డి సాయి ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సాయి నాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఖాగడ హారతి, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం పల్లకి సేవ నిర్వహించారు.

విద్యార్థులకు పోటీలు



సైన్స్‌ఫేర్‌లో పాల్గొన్న విద్యార్థినులు

భిక్కనూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో మోడల్ మేకింగ్, కాంపిటిషన్, పోస్టర్ ప్రజెంట్, రంగోలి, క్విజ్, తదితర పోటీలను విద్యార్థులకు గురువారం నిర్వహించారు. శక్తి వినియోగం, సోలార్ ఎనర్జీ, ఆరోగ్యం, శ్రేయస్సు, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలలో నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. విజేతలకు బహుమతులిచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనాథ్, టీచర్ సరిత, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నివారణ చర్యలు చేపట్టాలి



బీబీపేట : వరి పొలాల్లో ప్రస్తుతం వాతావరణం వల్ల బాక్టీరియా ఆకు ఎండు తెగులు సోకుతుందని వాటి నివారణ కోసం చర్యలు తీసుకోవాలని ఏఈవో రాఘవేంద్ర అన్నారు. గురువారం బీబీపేట మండల కేంద్రంతో పాటు వరిని పరిశీలించారు.

సంక్షిప్తం

కుట్టు మిషన్‌లో శిక్షణ

రామారెడ్డి : అక్షయ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో రెడ్డిపేట గ్రామంలో నెలరోజుల పాటు కుట్టుమిషన్‌లో శిక్షణను మహిళలకు నేర్పించి సర్టిఫికెట్ గురువారం అందజేశారు. ముఖ్యఅతిథిగా బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నేత ఎర్రం శివరాజ్, అక్షయ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ భూపాల్ పాల్గొన్నారు. టీచర్ మానస, తిరుమలత, శాంతి కుమారి పాల్గొన్నారు.

ముమ్మరంగా చెరుకు క్రషింగ్

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ ముమ్మరంగా సాగుతుంది. మంగళవారం నాటికి 3లక్షల 18వేల 867 మెట్రిక్ టన్నుల క్రషింగ్ జరిగినట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావ్ తెలిపారు.

ఎస్సైకి సన్మానం

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలానికి నూతనంగా వచ్చి బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వెంకటేశ్వర్లను అంబేడ్కర్ సంఘం ప్రతినిధులు గురువారం కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ మండలాధ్యక్షుడు పోతరాజు సాయిలు, గంగారాం, సాయిలు, రవి, సాయిలు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఎంపీడీవోకు సన్మానం

భిక్కనూరు : మండలంలో ఎంపీడీవోగా పనిచేసి బదిలీ అయిన అనంతరావ్‌ను గురువారం సన్మానించారు. ఎంపీపీ గాల్‌రెడ్డి, ఎంపీవో ప్రవీన్‌కుమార్, విండో చైర్మన్ రాజాగౌడ్, ఎంపీటీసీ చంద్రకాంత్‌రెడ్డి, ద్యావర సాయిరెడ్డి, సతీష్‌రెడ్డి, రాజలింగం, రాములు, ఈవో లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

6న సామాజిక తనిఖీ

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మార్చి 6న సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. 6న ఉదయం 8 గంటల నుంచి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సామాజిక తనిఖీ నిర్వహిస్తారన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని పొల్కంపేటలో గురువారం గ్రామ కమిటీ అధ్యక్షుడు సాజిత్ ప్రారంభించారు. యంజీఎన్‌ఆర్ ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యదర్శి అశ్వక్, వెంకట్, మహమ్మద్ వసీమ్, శివయ్య, నారాయణ తదితరులున్నారు.

మంగ్లూర్ గ్రామంలో..

నిజాంసాగర్(జుక్కల్) : మండలంలోని మంగ్లూర్ గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను గురువారం మండల కాంగ్రెస్ నాయకులు జయప్రదీప్, మల్లికార్జున్ ప్రారంభించారు. గ్రామంలోని బీసీ కాలనీలో సీసీ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు రూ. 5 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరు చేయించారు. కాంగ్రెస్ నాయకులు దత్తు, చాకలి సాయిలు, భద్రయ్య, అనీస్‌పటేల్ ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన బాలమణి అనారోగ్యానికి గురికాగా రూ. 2 లక్షల 50 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు బాధితురాలికి గురువారం అందించారు.

ఎల్‌వోసీ చెక్కు..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన అబ్దుల్ రిజ్వాన్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 90 వేల చెక్కును ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అందించినట్లు కాంగ్రెస్ నాయకులు గురువారం తెలిపారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కామారెడ్డి & ఎల్లారెడ్డి
96034 62494
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
బాన్సువాడ: యం. మధుసూధన్ : 9951027699
ఎల్లారెడ్డి: డి. యల్. ఎన్. గౌడ్ : 6300453108
కామారెడ్డి : కె. రాజ : 9949699861
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899